ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 26.03.2026 సమయం. 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. అమెరికాకు చెందిన ప్రముఖ డేటా అనలిటిక్స్ సంస్థ 'మార్నింగ్ కన్సల్ట్' నిర్వహించిన తాజా గ్లోబల్ సర్వేలో ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన నాయకుడిగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరోసారి అగ్రస్థానంలో నిలిచారు.

2. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, రాయవరం వద్ద ఈ తెల్లవారుజామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 13 మంది మృతి చెందగా, పలువురు గాయపడ్డారు.

3. విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ ఈరోజు నుంచి రెండు రోజుల పాటు ఫ్రాన్స్ లో పర్యటిస్తారు.

4. సిక్కిం, పశ్చిమ బెంగాల్ ప్రాంతాలలో ఈరోజు, రేపు భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.

--------------------------

**PM MODI GLOBAL POPULARITY**

ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన నాయకుడిగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరోసారి అగ్రస్థానంలో నిలిచారు. అమెరికాకు చెందిన ప్రముఖ డేటా అనలిటిక్స్ సంస్థ 'మార్నింగ్ కన్సల్ట్' నిర్వహించిన తాజా గ్లోబల్ సర్వేలో మోదీ 68 శాతం రేటింగ్‌ను సొంతం చేసుకున్నారు. ఈ ఏడాది మార్చి 2 నుంచి 8వ తేదీ వరకు జరిగిన ఈ సర్వేలో... మోదీ ఇతర ప్రపంచ దేశాల నాయకుల కంటే చాలా ముందున్నారు.

ఈ జాబితాలో స్విట్జర్లాండ్ అధ్యక్షుడు గై పార్మెలిన్, దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే-మ్యూంగ్ ఇద్దరూ 62 శాతం రేటింగ్‌తో రెండో స్థానంలో నిలిచారు. ఆ తర్వాత స్థానాల్లో చెక్ రిపబ్లిక్, అర్జెంటీనా దేశాల నాయకులు వరుసగా 57 శాతం, 56 శాతం రేటింగ్‌లతో ఉన్నారు. మరోవైపు, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 39 శాతం రేటింగ్‌తో టాప్-10 జాబితాలో చోటు దక్కించుకోలేక పోయారు. యూరప్ దేశాల విషయానికి వస్తే... బ్రిటన్ ప్రధానమంత్రి కైర్ స్టార్మర్ 24 శాతం, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ 17 శాతంతో జాబితాలో అట్టడుగు స్థానాల్లో నిలిచారు.

NSD

**ANDHRA- ROAD ACCIDENT**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, మార్కాపురం జిల్లా, రాయవరం వద్ద ఈరోజు తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు టిప్పర్ లారీ ఎదురెదురుగా ఢీకొనడంతో ఈ ప్రమాదం సంభవించింది. స్థానిక క్వారీ సమీపంలో జరిగిన ఈ ప్రమాదంలో బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగి, వాహనం పూర్తిగా కాలిబూడిదైంది. ప్రమాద సమయానికి బస్సులో మొత్తం 35 మంది ప్రయాణికులు ఉన్నారని అధికారులు తెలిపారు. ఈ ఘోర ప్రమాదంలో 13 మంది ప్రాణాలు కోల్పోగా, గాయపడిన మరో 22 మంది ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. గాయపడిన వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు.

NSD

**AP CM - ACCIDENT**

ఈ బస్సు ప్రమాదంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి, విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటన జరిగిన వెంటనే ముఖ్యమంత్రి ఉన్నతాధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా అత్యవసర సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో మంత్రులు అనిత, జనార్దన్ రెడ్డిలతో పాటు ఉన్నత స్థాయి పోలీస్ అధికారులు, జిల్లా ఎస్పీ, కలెక్టర్ పాల్గొన్నారు.

NSD

**CABINET DECISIONS**

2026-27 నుండి 2035-36 వరకు పదేళ్ల కాలానికి 'ప్రాంతీయ అనుసంధాన పథకం - సవరించిన ఉడాన్' ప్రారంభానికి, అమలుకు 28 వేల 840 కోట్ల రూపాయల వ్యయంతో కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ మంత్రివర్గ నిర్ణయాలను మీడియాకు తెలియజేస్తూ... ప్రాంతీయ అనుసంధానాన్ని పెంపొందించేందుకు, ప్రస్తుతం సేవలు లేని ఎయిర్‌స్ట్రిప్‌లను ఉపయోగించి 100 విమానాశ్రయాలను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఇది టైర్-2, టైర్-3 నగరాల్లో ఆర్థిక వృద్ధి, వాణిజ్యం, పర్యాటక రంగానికి ఊతమిస్తుందని, అలాగే సామాన్య ప్రజలకు అందుబాటు ధరలలో విమాన ప్రయాణానికి తోడ్పడుతుందని ఆయన అన్నారు.

**S/B - VAISHNAV**

NSD

**JAISHANKAR-FRANCE**

విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ ఈ రోజు నుంచి రెండు రోజుల పాటు ఫ్రాన్స్ లో పర్యటిస్తారు. అక్కడ జరిగే  జి-7 విదేశాంగ మంత్రుల సమావేశంలో ఆయన పాల్గొంటారు. ఈ పర్యటనలో వివిధ దేశాల విదేశాంగ మంత్రులతో డాక్టర్ జైశంకర్ ద్వైపాక్షిక చర్చలు జరుపుతారని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది.

NSD

**ALL PARTY MEETING**

పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులపై కేంద్ర ప్రభుత్వం నిన్న న్యూఢిల్లీలో రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం నిర్వహించింది. సమావేశం అనంతరం పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు మీడియాతో మాట్లాడుతూ... విపక్ష నేతలు లేవనెత్తిన అన్ని ప్రశ్నలు, సందేహాలకు ప్రభుత్వం స్పష్టత ఇచ్చిందని చెప్పారు. పశ్చిమాసియా సంక్షోభం విషయంలో ప్రభుత్వం తీసుకునే అన్ని చర్యలకు తమ పూర్తి మద్దతు ఉంటుందని ప్రతిపక్ష పార్టీలు హామీ ఇచ్చాయని మంత్రి వెల్లడించారు.

**S/B – KIRAN RIJIJU**

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు రోజురోజుకూ పెరుగుతున్న తరుణంలో ఈ సమావేశం జరగడం

ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ పరిస్థితుల వల్ల కీలకమైన సముద్ర రవాణా మార్గాలకు ఆటంకం ఏర్పడటమే కాకుండా.. గల్ఫ్ దేశాలలో ఉన్న భారతీయ పౌరుల భద్రతపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

NSD

**WEST ASIA- DAILY BRIEF**

పశ్చిమ ఆసియాలో ఘర్షణల నేపథ్యంలో పెట్రోల్, డీజిల్ ధరలలో ఎటువంటి పెరుగుదల లేదని పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి సుజాత శర్మ తెలియజేశారు. పశ్చిమ ఆసియాలోని తాజా పరిణామాలపై నిన్న న్యూఢిల్లీలో జరిగిన అంతర్-మంత్రిత్వ శాఖల సమావేశంలో మాట్లాడుతూ ఆమె... పీఎన్జీ విస్తరణ పై ప్రభుత్వం దృష్టి సారిస్తోందని, ఈ విషయమై ఒక గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసిందని, అన్ని రాష్ట్రాలలో పీఎన్జీ కనెక్షన్లకు సంబంధించిన దరఖాస్తు రుసుములు, ఆమోద సమయాలను క్రమబద్ధీకరిస్తుందని తెలిపారు. గత 25 రోజుల్లో, దాదాపు 2.5 లక్షల కొత్త కనెక్షన్లు మంజూరు చేశామని సుజాత శర్మ తెలిపారు.

NSD

**PM - JEWAR AIRPORT**

ఉత్తరప్రదేశ్ రాష్ట్రం జేవార్‌లో నిర్మించిన నోయిడా అంతర్జాతీయ విమానాశ్రయం మొదటి దశను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం ప్రారంభిస్తారు. దాదాపు 11 వేల 200 కోట్ల రూపాయల పెట్టుబడితో ఈ విమానాశ్రయాన్ని అభివృద్ధి చేశారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా, పర్యావరణ అనుకూలమైన మౌలిక వసతులతో ఈ ప్రాజెక్ట్ ను రూపొందించారు. తక్కువ ఇంధన వినియోగ వ్యవస్థలు, పర్యావరణ బాధ్యతాయుతమైన పద్ధతులను అవలంబిస్తూ... ఈ విమానాశ్రయం పనిచేస్తుంది.

NSD

**IMD- WEATHER**

సిక్కిం, పశ్చిమ బెంగాల్ ప్రాంతాలలో ఈరోజు, రేపు భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. అలాగే ఛత్తీస్‌గఢ్, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కాశ్మీర్, లడఖ్ ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో పాటు ఈదురు గాలులు వీస్తాయని ఆ శాఖ తెలిపింది.

రాబోయే రెండు రోజుల పాటు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, హర్యానా, చండీగఢ్, ఢిల్లీ, పంజాబ్, కర్ణాటక, పశ్చిమ బెంగాల్, సిక్కిం, విదర్భ, పశ్చిమ రాజస్థాన్ రాష్ట్రాలలో కూడా ఇటువంటి వాతావరణ పరిస్థితులే ఉంటాయని పేర్కొంది. అలాగే, రాబోయే రెండు మూడు రోజుల పాటు కర్ణాటక, కొంకణ్, గోవా, మధ్య మహారాష్ట్ర, మరాఠ్వాడ, ఈశాన్య రాష్ట్రాలలోని కొన్ని ప్రాంతాలలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది.

NSD

**SUDHIR MP-II 26.03.2026**

**PM MODI GLOBAL POPULARITY**

Prime Minister Narendra Modi has once again been ranked the world's most popular leader, securing a 68 percent approval rating in the latest global survey conducted by US-based data analytics firm Morning Consult. The survey, carried out between March 2 and 8, shows PM Modi maintaining a significant lead over other global leaders. Switzerland's President Guy Parmelin and South Korea's President Lee Jae-myung are in second position, both with 62 percent approval ratings. Leaders from the Czech Republic and Argentina follow with 57 percent and 56 percent approval, respectively. In contrast, US President Donald Trump recorded a 39 percent approval rating and did not feature among the top ten. Among European leaders, UK Prime Minister Keir Starmer received a 24 percent approval rating, while French President Emmanuel Macron stood at 17 percent, placing near the bottom of the list. The rankings are based on a seven-day moving average of adult opinions across multiple countries.

The latest survey also comes as PM Modi recently reached a milestone in public life, becoming one of India's longest-serving leaders in a head-of-government role, with a combined tenure spanning his years as Gujarat Chief Minister and Prime Minister.

**<><><>JIGYASA/DD/0700 HRS**

**SUDHIR:SWATI MP-I 26.03.2026**

**ANDHRA- ROAD ACCIDENT**

Several people are feared dead in a major road accident in Andhra Pradesh early this morning, after a private travel bus collided with a tipper

truck and caught fire near Rayavaram in Markapuram district. The crash occurred near a quarry site. The impact triggered a fire that rapidly engulfed the bus, leaving it completely gutted. Preliminary reports indicate that several passengers were trapped inside and died in the blaze. Officials said the death toll may rise as rescue and identification efforts continue.

At least 20 injured passengers have been shifted to nearby hospitals for treatment. Police and emergency teams reached the spot soon after the incident and launched rescue operations, evacuating the injured and securing the area. Officials said the bus, operated by a private travel company, was travelling from Hyderabad to Pamuru at the time of the accident.

Chief Minister N. Chandrababu Naidu expressed shock over the incident. He reviewed the situation with officials and sought details on medical care for the injured. He directed authorities to ensure proper treatment and ordered a comprehensive inquiry. Authorities have initiated an investigation to ascertain the cause of the accident.

**<><><>ALLU MURALI/VIJAYAWADA/MAIL/0801**

**SHUKLA :: MADHVI DP-I 26.03.2026**

**AP CM - ACCIDENT**

Andhra Pradesh Chief Minister N. Chandrababu Naidu has expressed profound shock and grief over the tragic road accident near Rayavaram in Markapuram district. The accident occurred following a collision between a tipper lorry and a private travel bus belonging to Harikrishna Travels, in which several passengers were reportedly burnt alive.

Immediately after the incident, the Chief Minister conducted a teleconference review with senior officials, including Ministers Anita and Janardhan Reddy, along with top police officials, the District SP, and the District Collector. During the review, officials briefed him with preliminary information stating that a total of 35 passengers were on board the bus at the time of the accident, of whom 13 lost their lives while 22 injured passengers are currently undergoing treatment. Among the injured, three are reported to be in critical condition.

Officials informed that the bus, operated by Harikrishna Travels, was traveling from Jagityal towards Nellore. Preliminary assessment indicates that the accident may have occurred after the bus moved into the opposite lane.The District Collector informed that there are plans to shift critically injured victims to better medical facilities in Guntur for advanced

treatment. The Chief Minister directed officials to ensure the best possible medical care for all injured victims, provide adequate compensation to the families of the deceased and injured, and conduct a thorough investigation into the causes of the accident. He also conveyed his deepest condolences to the bereaved families and assured full support from the state government.

**ALLU MURALI/ VIJAYAWADA / MAIL/ 1100**

**SUDHIR MP-I 26.03.2026**

**REV. CABINET DECISIONS**

The Union Cabinet has approved India's Nationally Determined Contribution (NDC) for the period 2031 to 2035, enhancing the country's ambition under the UNFCCC and the Paris Agreement while reinforcing its commitment to sustainable development and climate justice. Briefing the media on the Cabinet's decisions, Information and Broadcasting Minister Ashwini Vaishnaw said that India is committed to reduce the emissions intensity of its GDP by 47 percent by 2035 from 2005 levels. The country has achieved 52.57 percent non-fossil fuel capacity as of February 2026, successfully meeting the target five years ahead of schedule. The ambition has been further raised to 60 percent share of non-fossil fuel-based energy resources in installed electric power capacity to be achieved by 2035.

**S/B - VAISHNAV**

**<><>CB/Vishnu/Suparna/0726 HRS**

**SHUKLA DP-1 26.03.2026**

**JAISHANKAR-FRANCE**

External Affairs Minister Dr. S. Jaishankar will be on a two-day visit to France, starting today to participate in the G7 Foreign Ministers' Meeting with Partner Countries. External Affairs Ministry said that Dr Jaishankar is expected to hold bilateral discussions with his counterparts on the sidelines of the G7 Foreign Ministers' Meeting at Abbaye des-Vaux-de-Cernay.

**<><>DIPENDRA/RISHU/0951**

**SHUKLA DP-1 26.03.2026**

**PM-SUBHASHITAM**

Prime Minister Narendra Modi today sought blessings of Maa Mahagauri and offered his salutations. Sharing Sanskrit Subhashitam on the eighth day of Chaitra Navratri, the Prime Minister prayed that the divine radiance of Maa Mahagauri will bring happiness, prosperity and good

health into everyone's life.
**<><>DIPENDRA/RISHU/1058**

**SHUKLA DP-1 26.03.2026**

**PM - JEWAR AIRPORT**

Prime Minister Narendra Modi will inaugurate Phase -1 of Noida International Airport at Jewar in Uttar Pradesh on Saturday. The Airport has been developed at a total investment of around 11 thousand two hundred crore rupees. Designed as a sustainable and future-ready infrastructure project, Noida International Airport aims to operate as a net-zero emissions facility, integrating energy-efficient systems and environmentally responsible practices.

Noida International Airport is among the largest greenfield airport projects in India. The inauguration of this airport marks a significant milestone in India's journey towards becoming a global aviation hub. The airport, envisioned as a major international gateway for the National Capital Region, represents a major step in strengthening the country's airport infrastructure and enhancing regional and international connectivity. Noida International Airport has been developed as the second international airport for the Delhi NCR region, complementing Indira Gandhi International Airport. The airport will initially have a passenger handling capacity of 12 million passengers per annum, with scalability up to 70 million passengers per annum upon full development. The airport also incorporates a robust cargo ecosystem, including a Multi-Modal Cargo Hub, featuring an Integrated Cargo Terminal and logistics zones. The cargo facility is designed to handle over 2.5 lakh metric tonnes annually, expandable to around 18 lakh metric tonnes.

**DIPENDRA/ROHAN/1050**

**SUDHIR MP-I 26.03.2026**

**IMD-WEATHER**

The India Meteorological Department (IMD) has forecast heavy rainfall over Sub-Himalayan West Bengal and Sikkim until tomorrow. The weather agency has predicted thunderstorms, lightning and gusty winds over Delhi, Punjab, Haryana, Chandigarh, Himachal Pradesh, Ladakh and Jammu and Kashmir for the next three days. Similar conditions are expected over Chhattisgarh, Andhra Pradesh, Interior Karnataka,

Telangana, Vidarbha, West Bengal, Sikkim and West Rajasthan. The Met Department has further predicted thunderstorms and lightning over Coastal Karnataka, Konkan, Goa, Madhya Maharashtra, Marathwada and the Northeastern states till the 28th of this month. Meanwhile, hot and humid weather conditions will prevail over Kerala, Mahe, Konkan and Goa today.

**<><>RISHU/0624**